ప్రజాజ్యోతి
నిజామాబాద్ కామారెడ్డి
శనివారం । 26 । జూలై । 2025 పేజీలు 5

## కలెక్టర్ ఆకస్మిక తనిఖీ



3

# రేవంత్‌లో రాము.. రెమో

5

### ఆయనలో ఇద్దరు అపరిచితులున్నారని కేటీఆర్ ఎద్దేవా







- కాంగ్రెస్ మేనిఫెస్టో ఓ బోగస్
- దళితులకు వ్యతిరేకంగా పనిచేస్తున్న పార్టీ ఇదీ
- స్థానిక సంస్థల ఎన్నికల్లో 'హస్తానికి' గుణపాఠం తప్పదు
- దళిత బిడ్డకు కొండంత అండగా బీఆర్ఎస్



# నేరాల నియంత్రణపై అవగాహన



కామారెడ్డి టౌన్ జూలై 25. (ప్రజాజ్యోతి) కామారెడ్డి జిల్లా ఎస్పీ ఎం. రాజేష్ చంద్ర, ఆదేశానుసారం కామారెడ్డి బస్టాండ్ ఆవరణలో కళా బృందంచే అవగాహన దొంగతనాలు రోడ్డు ప్రమాదాల నివారణ, డ్రంక్ అండ్ డ్రైవ్, డ్రగ్స్, సైబర్ నేరాలపై బస్టాండ్ ఆవరణలో శుక్రవారం అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరు పూర్తిస్థాయి అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ప్రభుత్వ నిబంధనాలను అతిక్రమిస్తే వారిపై కేసులు నమోదు జరుగుతాయని అన్నారు. గంజాయి, డ్రగ్స్ సేవించి యువత పెడదారిన పడవద్దని, మహిళలు, చిన్నారులపై అత్యా నేరాలు, బాల్య వివాహాలు, లైంగిక నేరాల పట్ల అవగాహన కల్పించారు. యువతి యువకులు తల్లిదండ్రుల మాట వినాలని వారిని గౌరవించాలని సెల్ ఫోన్స్, యూట్యూబ్, ఇన్స్టాగ్రామ్, ఫేస్బుక్, సోషల్ మీడియాలతో జాగ్రత్తగా ఉండాలని అవగాహన కల్పించారు. మరోసారి టీం టోల్ ఫ్రీ నెంబర్ 1098 నెంబర్ కు ఫోన్ చేసి సంప్రదించాలన్నారు. పోలీస్ కళాబృందం అర్థమయ్యే తరహాలో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ కళాబృందం ఇంచార్జ్ రామంచ తిరుపతి, శేషారావు పాటలు మాటల ద్వారా విద్యార్థిని విద్యార్థులకు, ప్రజలకు అర్థమయ్యే విధంగా అవగాహన కల్పించారు.

## అలయ్ బాలాయ్ పోస్టర్ ఆవిష్కరణ



బీబీపేట్ మండల్ ప్రజా జ్యోతి జూలై 25 బీబీపేట్ మండల కేంద్రంలో బస్ స్టాండ్ ఆవరణలో బహుజన మండల అధ్యక్షులు పరకల రవి ఆధ్వర్యంలో బహుజన అలయ్ బాలాయ్ పోస్టర్ ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ బాబా సాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం అమల్లోకి వచ్చి ఇప్పటికీ 75సం. పూర్తి అయిన సందర్భంగా తేదీ 27.07.2025. ఆదివారం రోజున కామారెడ్డి కళాభారతి లో బహుజన అలయ్ బాలాయ్ కార్యక్రమం నిర్వహించ బడుతుందని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో అధిక సంఖ్యలో బహుజన సభ్యులు పాల్గొనాలని తెలిపారు.ఇట్టి కార్యక్రమంలో మండల బహుజన అధ్యక్షులు పరకల రవి మరియు సభ్యులు పాల్గొన్నారు.

## సమగ్ర శిక్షా ఉద్యోగులను బదిలీలు చేయండి

జిల్లా అధ్యక్షులు సత్యనారాయణ



కామారెడ్డి ప్రతినిధి జూలై 25. ప్రజాజ్యోతి తెలంగాణా రాష్ట్రంలో సమగ్రశిక్ష లో పని చేస్తున్నా కాంట్రాక్టు ఉద్యోగులకు ఇటీవల ప్రభుత్వం కల్పించిన ముచ్యూవల్ మరియు పౌస్ బదిలీలో ఉద్యోగులకు పెద్దగా ఉపయోగం లేదని ప్రభుత్వం సమ్మె కాలంలో ఇచ్చిన హామీ లో ప్రకారం సాధారణ బదిలీలు చెయ్యాలని కామారెడ్డి జిల్లా అధ్యక్షులు సత్యనారాయణ ప్రభుత్వంని కోరినారు. జిల్లా స్థాయిలో, కేజీబీవీ, యూ.ఆర్.ఎస్, మండల స్థాయిలో పని చేసే ఎం ఐ ఎస్ కో ఆర్డినేటర్, కంప్యూటర్ ఆపరేటర్, ఐఈఆర్పీ క్లస్టర్ రిసోర్స్ పర్సన్స్, మరియు పాఠశాల స్థాయి పార్ట్ టైం ఇన్స్ట్రక్టర్స్ పదిహేను సంవత్సరాలనుండి నుండి ఒకే చోట పని చేస్తున్నారు. ఉద్యోగులకు పెళ్లిళ్లు అయి ప్రస్తుత అత్తగారి ఇంటి నుండి ప్రయాణం చెయ్యడం, కొందరు భార్య ఒక చోట భర్త ఒకచోట వుంటూ విధులు నిర్వహించనికి చాలా ఇబ్బందులు పడుతున్నారు అన్నారు. ఉద్యోగం లో చేరిన నుండి అదే చోట పని చేస్తే కొత్తగా ఉద్యోగాలు వచ్చిన వారికి అనుకూలమైన చోట ఉద్యోగాలు వస్తున్నాయి.దీని ద్వారా ముందుగా ఉద్యోగంలో చేరిన వారికి తీవ్ర నష్టం కలుగుతుంది అన్నారు.

ప్రభుత్వం సాధారణ బదిలీలు చేపడితే రాష్ట్రంలో పని చేస్తున్ దాదాపు పది వెయ్యిల ఉద్యోగులకు లాభం చేకూరుంది అన్నారు.

## ఉచిత నేత్ర వైద్య శిబిరం

బీబీపేట్ మండల్ ప్రజా జ్యోతి జూలై 25 బీబీపేట మండలం లో జూలై 27 వ తేదీ ఆదివారం రోజున సిద్దిపేట కృష్ణ సాయి హాస్పిటల్ మరియు సెంటర్ ఫర్ సైట్ ఆధ్వర్యంలో వాసవి క్లబ బీబీపేట సహకారంతో బిబిపేట వాసి డాక్టర్ శ్రీ బచ్చు కృష్ణమూర్తి ఆధ్వర్యంలో "ఉచిత కంటి చికిత్స శిబిరము"ఉదయం 10 గంటలకు వాసవి క్లబ్ బిబిపేట నందు ఏర్పాటు చేయనైనది. అవసరం ఉన్నవారికి ఉచితంగా కంటి శస్త్ర చికిత్స డాక్టర్ బచ్చు కృష్ణమూర్తి గారి ద్వారా సిద్దిపేటలో చేయించబడును. కావున కంటి చూపుతో బాధపడేవారు ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఈ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోగలరని కోరుచున్నాము.ఇట్టి కార్యక్రమంలో వాసవి క్లబ్ అధ్యక్షుడు నాగభూషణం మరియు అంతర్జాతీయ కోఆర్డినేటర్ బాసెట్టి నాగేశ్వర్ తెలిపారు.

## ఓబిసి భాగి దారి న్యాయ సమ్మేళనం

బాన్సువాడ టౌన్ ప్రజా జ్యోతి జూలై25. న్యూ ఢిల్లీ లోని తల్కతోరా స్టేడియంలో జరుగుతున్న ఓబీసీ భాగిదారి న్యాయ సమ్మేళనంలో తెలంగాణ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్, మంత్రి వాకిటి శ్రీహరి , మాజీ పిసిసి అధ్యక్షులు గిడుగు రుద్ర రాజు ,ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ , తో మర్యాద పూర్వకంగా కలిసిన తెలంగాణ అగ్రో ఇండస్ట్రీస్ చైర్మెన్ కాసుల బాల్ రాజ్ ఈ కార్యక్రమానికి జాతియ బీసీ నాయకులు పాల్గొన్నారు.





## సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

భిక్కనూరు జులై 25( ప్రజా జ్యోతి) మండలం లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఈరోజు ప్రభుత్వ ఆదేశాల మేరకు డాక్టర్ యమీమా పర్యవేక్షణలో అన్ని గ్రామాలలో ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించారు మలేరియా, డెంగ్యూ వ్యాధి గురించి అవగాహన కల్పిస్తూ ఫీవర్ సర్వే, లారా సర్వే చేశారు. సీజనల్ జ్వరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, మండలంలోని అన్ని సబ్ సెంటర్లలో అవగాహన సదస్సులు నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని మండలంలో మరియు పెద్ద మల్లారెడ్డి గ్రామాలలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి వెంకటరమణ మరియు ఆరోగ్య కార్యకర్తలు సతీష్ హేమలత స్వరూప ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు




## ఎంఈఓ రాజగంగారెడ్డికి వినతి

భిక్కనూరు జూలై 25 (ప్రజా జ్యోతి) భిక్కనూరు మండల టిజివిపి అధ్యక్షులు భరత్ రాజ్ మాట్లాడుతూ.....మండలంలో ఉన్నటువంటి ప్రైవేటు మరియు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు సరైన సమయానికి విద్య బోధన అనేది అందించడం లేదని దీనివల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, పాఠశాలల్లో సమయానికి పాఠాలు చెప్పకపోవడం వల్ల విద్యార్థులు విద్యలో వెనకబడిపోతున్నారని, ప్రైవేటు పాఠశాలల్లో టిటిసి బీఎడ్ అభ్యర్థులను ఉపాధ్యాయులుగా నియమించాలని , ఏపి పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత ఉందో గుర్తించి ,ఆ పాఠశాలలపై చర్య తీసుకోవాలని ఎంఈఓ రాజా గంగారెడ్డిని కోరుతూ వినతిపత్రం సమర్పించడం జరిగింది.ఈ విషయమై తక్షణమే చర్యలు తీసుకుని ఎడల ఎంఈఓ కార్యాలయాన్ని ముట్టడించే వరకు ఊరుకోమని టీజీవిపి డిమాండ్ చేసింది.ఈ కార్యక్రమంలో కార్తీక్, భాను తదితరులు పాల్గొన్నారు.

## విఠలేశ్వర ఆలయానికి భక్తుల తాకిడి



బీర్కూర్ బాన్సువాడ జులై 25 ( ప్రజా జ్యోతి) కామారెడ్డి జిల్లా బాన్సువాడ నియోజకవర్గం లోని బైరాపూర్ విట్టలేశ్వరాలయానికి పాదయాత్ర గా వచ్చిన జుక్కల్ మండలం లొంగన్ గ్రామానికి చెందిన వార్కారీలు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు . బైరాపూర్ తెలంగాణ పండర్పూర్గా దినదిన అభివృద్ధి చెందుతూ భక్తులకు కోరిన కోరికలను కొంగుబంగారంగా తిర్చుతూ విరజల్లుతుందని తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ అధ్యక్షుడు ద్రోణ పల్లి సతీష్ దంపతులు మాట్లాడుతూ పాండురంగ భక్తులు ఎంతమంది వచ్చినా మేము అన్నదానం చేయడానికి సిద్ధంగా ఉన్నానని తెలిపారు అనంతరం వచ్చిన భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు.

## శ్రావణమాస ఉత్సవాలు ప్రారంభం



బాన్సువాడ టౌన్ ప్రజా జ్యోతి జులై25. బాన్సువాడ పట్టణంలో శు క్రవారం నాడు అంగరంగ వైభవంగా శ్రావణమాసం ఉత్సవాలు ప్రతి ఆలయంలో ప్రారంభమయ్యాయి. ముఖ్యంగా పట్టణంలో ని అయ్యప్ప స్వామి ఆలయంలో ద్వాదశ జ్యోతిర్లింగాలకు ఆలయ అర్చకులు పురుషోత్తమ శర్మ, పాండురంగ శర్మ, శ్యామ్ రావ్ కులకర్ణి ల అర్చకత్వంలో రుద్రాభిషేకం, ఫల పంచామృతాభిషేకం తో పాటు పుష్పాలతో అయ్యప్ప ఆలయ గురుస్వాములు ప్రత్యేక అభిషేకలు నిర్వహించారు. ఈ శ్రావణ మాసంలో ప్రతిరోజూ ద్వాదశ జ్యోతిర్లింగ లకు అభిషేకాలు నిర్వహించడం జరుగుతుందని అయ్యప్ప అన్నదాన ట్రస్ట్ గౌరవ అధ్యక్షులు బెజగం శంకర్ గురుస్వామి తెలిపారు. ప్రతిరోజు భక్తులకు పాలు, పంచామృతం ఉచితంగా ఇవ్వడం జరుగుతుందని, ఈ మాసంలో భక్తులు అధిక సంఖ్యలో విచ్చేయలని కోరారు. అలాగే చైతన్య కాలనీలోని రుక్మిణి సమేత పాండురంగ స్వామి దేవాలయంలో కూడా ఉదయం ఐదు గంటల 15 నిమిషాలకు కాగలహారతి తోటి 6.30 స్వామివారికి అభిషేకాలు పట్టు వస్త్రాలతోటి అలంకరణ చేసి భక్తులకు దర్శన భాగ్యం కలిగించిన పురోహితులు శ్రావణమాసం వచ్చిందంటే భక్తులలో ఉత్సాహం పెరగడం ప్రతి దేవాలయాల్లో కలుగుతుంది. శ్రావణమాసంలో మొట్టమొదటిగా వచ్చే పండగ నాగపంచమి రెండవ పండగ రాఖీ పౌర్ణమి మూడవ పండుగ కృష్ణాష్టమి మూడవ శుక్రవారం వరలక్ష్మీ వ్రతం శ్రావణమాసం ఆఖరి శనివారం రోజు పొలాల అమావాస్య తో శ్రావణమాసం ముగింపు కార్యక్రమం లు ఉంటాయి.ఈ కార్యక్రమంలో భక్తులు ఆలయాలతో కిటకిటలాడడం జరుగుతుంది శ్రావణమాసం అంటేనే శుభప్రదం బ్రాహ్మణులకు దానధర్మాలతో పాటు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లయితే పార్వతీ పరమేశ్వర అనుగ్రహం పొందుతారని శాస్త్రాలు చెప్పడం జరుగుతుంది.

## గౌడ కులస్తుల సమస్యల సాధనకు కృషి

– జై గౌడ ఉద్యమం జిల్లా ఉపాధ్యక్షుడు కర్రోళ్ల శేఖర్ గౌడ్



కామారెడ్డి ప్రతినిధి జులై 25. ప్రజాజ్యోతి గౌడ కులస్తుల సమస్యల కోసం అహర్నిశలు కృషి చేస్తానని జై గౌడ ఉద్యమం జిల్లా ఉపాధ్యక్షుడు కర్రోల శేఖర్ గౌడ్ అన్నారు. కామారెడ్డి పట్టణంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో జరిగిన సమావేశంలో నూతనంగా ఉపాధ్యక్షునిగా నియామక పత్రం అందుకున్న అనంతరం మాట్లాడారు. తనపై బాధ్యతను ఉంచి జిల్లా ఉపాధ్యక్షుడిగా నియమించినందుకు జై గౌడ ఉద్యమం జాతీయ అధ్యక్షుడు వట్టికూడి రామారావు గౌడ్ మరియు కామారెడ్డి జిల్లా అధ్యక్షులు రంగోల మురలి గౌడ్, ప్రధాన కార్యదర్శి అంకన్న గారి శ్రీనివాస్ గౌడ్ లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జై గౌడ ఉద్యమం జిల్లా నాయకులు ఇందూరి సిద్దా గౌడ్, బొంబోతుల సురేష్ గౌడ్, తాటిపాముల ప్రశాంత్ గౌడ్, బాలాగౌడ్ పాల్గొన్నారు.

## ఈఆపరేటర్ల వినతి

బీబీపేట్ మండల్ ప్రజా జ్యోతి జూలై 25 బీబీపేట్ మండలంలోని వివిధ గ్రామపంచాయతీలో పనిచేస్తున్న ఈ పంచాయతీ ఆపరేటర్లు ప్రభుత్వం తమను ఆదుకోవాలని కోరారు. పెండింగ్ వేతనాలు వెంటనే విడుదల చేయాలని, వేతనాలు సరిగ్గా అందకపోవడం వల్ల కుటుంబ పోషణ భారంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం రోజున వారు అడిషనల్ కలెక్టర్ చందర్ నాయక్ కి వినతిపత్రం అందచేయడం జరిగింది. సారు సానుకూలంగా స్పందించి మీ లెటర్ ను కమీషనర్ కు పంపుతానని తెలిపారు.

## వాగులు, వంతెనలు దాటొద్దు

ఎస్పీ రాజేష్ చంద్ర



గాంధారి జులై 25(ప్రజాజ్యోతి) భారీ వర్షాల కారణంగా తలెత్తిన పరిస్థితులను పర్యవేక్షించేందుకు పోలీస్ సూపరింటెండెంట్ ఎం. రాజేష్ చంద్ర క్షేత్ర స్థాయిలో పర్యటించారు. గాంధారి పోలీస్ స్టేషన్ పరిధిలోని పెద్ద గుజ్జల్ తండా వాగు మరియు సర్వపూర్ వాగులను ఆయన సందర్శించి ప్రస్తుత పరిస్థితిని పరిశీలించారు.

ఈ సందర్భంగా, ఎస్పీ రాజేష్ చంద్ర మాట్లాడుతూ, ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. ముఖ్యంగా, ప్రవాహం ఎక్కువగా ఉన్న వాగులు, వంతెనలు దాటవద్దని ప్రజలను గట్టిగా కోరారు. అలాగే, వర్షాల సమయంలో ప్రమాదకర పరిస్థితుల్లో సెల్ఫీలు తీసుకోవడం లేదా చేపల వేటకు వెళ్లడం వంటి చర్యలు మానుకోవాలని ప్రజలను హెచ్చరించారు. ఏదైనా అత్యవసర సహాయం అవసరమైతే వెంటనే డయల్ 100కు కాల్ చేయాలని ఆయన ప్రజలకు సూచించారు. ఈ పరిశీలన కార్యక్రమంలో గాంధారి ఎస్.ఐ ఆంజనేయులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ఆత్మగౌరవ గర్జనకు బీఆర్ఎస్ నాయకులు



గాంధారి జులై 25(ప్రజాజ్యోతి) గాంధారి మండలానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు లింగంపెట్ మండల కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ ఆధ్వర్యంలో శుక్రవారం రోజు లింగంపేట్ లో జరిగే ఆత్మ గౌరవ గర్జన సభకు బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విచ్చేస్తుండడంతో మండలం నుండి సభకు బి ఆర్ ఎస్ నాయకులు పెద్ద సంఖ్యలో తరలి వెళ్లారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సత్యం, మాజీ వైస్ చైర్మన్ రాజు, మాజీ ఎంపీటీసీ సభ్యుడు పత్తి శ్రీనివాస్, మాజీ ఉప సర్పంచ్ రమేష్, మాజీ కోఆప్షన్ నెంబర్ ముస్తఫా, నాయకులు జింగురు సురేష్, మల్లేష్, సాయిలు, సంతోష్, శ్యామ్, గౌస్, కొండే సాయిలు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజనుల పొలాల్లో పత్తి పంట ధ్వంసం

ఫారెస్ట్ అధికారుల తీరుపై గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి ప్రకాష్ నాయక్ ఆగ్రహం



గాంధారి జులై 25(ప్రజాజ్యోతి) కామారెడ్డి జిల్లా లోని పెద్దకొడప్గల్ మండలం, కాటేపల్లి తండా, సోంపేట శివారులో గిరిజనులు సాగు చేసుకుంటున్న భూముల్లో ఫారెస్ట్ అధికారులు జేసీబీలతో కందకాలు తవ్వి పత్తి పంటను ధ్వంసం చేయడంపై గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి ప్రకాష్ నాయక్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది అత్యంత హేయమైన చర్య అని ఆయన ఖండించారు.

గత 20-30 సంవత్సరాలుగా గిరిజనులు సాగు చేసుకుంటున్న భూములలో ఫారెస్ట్ అధికారులు దౌర్జన్యంగా పంట నష్టం చేయడం అటవీక చర్య కాకపోతే ఇంకేమీ ఉంటుందని ప్రకాష్ నాయక్ ప్రశ్నించారు. చేతికొచ్చిన పంటను నష్టం చేసిన అటవీ అధికారులపై తక్షణమే చర్యలు తీసుకోకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని ఆయన హెచ్చరించారు.2005 చట్టం ప్రకారం హక్కు పత్రాలు: తక్షణమే ప్రభుత్వ అధికారులు స్పందించి, 2005 చట్టం ప్రకారం గిరిజనులు సాగు చేస్తున్న భూములను సర్వే చేసి వారికి హక్కు పత్రాలు ఇవ్వాలి.పంట నష్టం చేసిన అటవీ అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలి.నష్టపోయిన గిరిజనులకు ఎకరానికి రూ. 50,000 చొప్పున నష్టపరిహారం చెల్లించాలి. ఈ డిమాండ్లు నెరవేర్చకపోతే, కలెక్టర్ కార్యాలయం ముందు గిరిజనులను కూడగట్టుకొని పెద్ద ఎత్తున పోరాటం నిర్వహిస్తామని ప్రకాష్ నాయక్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సంతోష్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ ఆకస్మిక తనిఖీ



రామారెడ్డి జూలై 25 (ప్రజా జ్యోతి) రామారెడ్డి మండలం లో శుక్రవారం జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ముందుగా గంగమ్మ వాగు నిర్మాణంలో ఉన్న బ్రిడ్జ్ పనులను కలెక్టర్ పరిశీలించారు. రామారెడ్డి గ్రామం సమీపంలోని ఈ బ్రిడ్జ్ నిర్మాణానికి రూ. 3 కోట్లు వ్యయం. పనులు వేగవంతంగా పూర్తి చేయాలని, ట్రాఫిక్‌కు బ్రిడ్జ్‌ను త్వరితగతిన అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. ఈ పరిశీలన కార్యక్రమంలో ఎస్ఈ సత్యనారాయణ రెడ్డి, ఈఈ మోహన్, డీఈఈ వినోద్ కుమార్ పాల్గొన్నారు. తదుపరిఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారు తుప్పాటి లావణ్య. ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలోపరిశీలించారు.పిల్లర్స్ స్థాయి వరకు నిర్మాణం పూర్తయినందున మిగతా నిర్మాణం కూడా వేగవంతం చేయాలని లబ్ధిదారుకు సూచించారు. ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకోవడానికి ఎక్కడ కూడా ఇసుక మరియు మొరం సమస్య లేకుండా ప్రభుత్వం సూచించిన విధంగా నాణ్యతగా ఇండ్లను నిర్మించుకొని త్వరగా గృహప్రవేశాలు చేయాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంను ప్రారంభించడానికి డబ్బులు ఇబ్బందిగా ఉన్న నిరుపేద లబ్ధిదారులకు ఐకెపి ద్వారా ముందస్తు రుణం అందించాలని లబ్ధిదారులు ఐకెపి గ్రూపులో లేకపోతే గ్రూపులో చేర్చి మరీ రుణాలను అందించాలని ఎంపీడీవోను ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వేగంగా జరిగేలా ఎంపీడీవోను పంచాయతీ సెక్రెటరీ నీ ఇందిరమ్మ ఇళ్లను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. వీరితోపాటు హౌసింగ్ పీడీ విజయపాల్ రెడ్డి ,డి ఇఇ సుభాష్,ఏఈ సుచిత్ర లను ఇందిరమ్మ ఇళ్లను పర్యవేక్షించి తొందరగా పూర్తి చేయగలరని కలెక్టర్ ఆదేశించారు.రామారెడ్డి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అందుతున్నటువంటి సేవల గురించి ఆరా తీశారు. ఆసుపత్రికి చికిత్స కోసం వచ్చిన రోగులతో మాట్లాడి రామారెడ్డి ఆసుపత్రిలో ఉన్నటువంటి సేవల గురించి తెలుసుకున్నారు. సీజనల్ వ్యాధులు ప్రభలే అవకాశాలు ఎక్కువగా ఉన్నందున వైద్యులు, వైద్య సిబ్బంది. నిరంతరం అందుబాటులో ఉండాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఆసుపత్రిలో వివిధ విభాగాలలో అందుతున్నటు వంటి సేవల గురించి తెలుసుకుని సంతృప్తి చెందడం జరిగింది.ఇట్టి కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ పి. చంద్రశేఖర్ ఉన్నారు. మరియు జిల్లా ఉప వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ప్రభు కిరణ్ జిల్లా కలెక్టర్ వెంట పాల్గొన్నారు.

రెండు రోజుల క్రితం దేమే కలాన్ లో ప్రబలిన అతిసార వ్యాధి తీవ్రతను దృష్టిలో ఉంచుకొని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో గ్రామస్థాయిలో వైద్యులు వైద్య సిబ్బంది. అశ్రద్ధ వహించకుండా ముందుగా చర్యలు చేపట్టి అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ సూచించారు.

విధుల పట్ల అలసత్వం గానీ అశ్రద్ధ వహించినటు వంటి సిబ్బంది పట్ల కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా వైద్య శాఖ అధికారిని ఆదేశించారు. వైద్యాధికారిపై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. కలెక్టర్ వెంట మండల ప్రత్యేక అధికారి ఇతర రెవెన్యూ శాఖ ఇతర శాఖల అధికారులు, మండల తాసిల్దార్, ఎంపీడీవో, ఎంపీ ఓ, ఏపిఎం, ఆయా గ్రామాల సెక్రటరీలు, ఏఎంసీ డైరెక్టర్ రావుఫ్, రంగు రవీందర్ గౌడ్, లక్ష్మా గౌడ్, రంజిత్, గణేష్,పిప్పరి లింగం, శ్రీనివాస్, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్లకు ఇసుక అనుమతి



రామారెడ్డి జూలై 25 (ప్రజా జ్యోతి) రామారెడ్డి మండల కేంద్రంలోని ఇందిరమ్మ గృహాల నిర్మాణం కోసం ఇసుక రామారెడ్డి మండల కేంద్రంలో ఇసుక వాగులు లేనందున పక్క మండలం మాచారెడ్డి, పాల్వంచ, మండలాల నుండి ఇసుకను తెచ్చుకోవడానికి ఒక్కో గృహానికి 10 ట్రాక్టర్ల చొప్పున గ్రామపంచాయతీ సెక్రెటరీల అనుమతి పత్రాలతో ఇసుక తెచ్చుకోవడానికి అనుమతులు ఇవ్వడం జరిగిందని ఈయొక్క అవకాశాన్ని లబ్ధిదారులు వినియోగించుకోవాలని రామారెడ్డి మండలం ఎంపీడీవో నాగేశ్వర్ తెలిపారు.

## అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్యే పై చర్యలు తీసుకోవాలి



కామారెడ్డి టౌన్ ప్రజా జ్యోతి న్యూస్ జులై 25: కామారెడ్డి జిల్లా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పై కామారెడ్డి జిల్లా పోలీస్ కార్యాలయంలో డిస్టిక్ లీగల్ సెల్ కాంగ్రెస్ పార్టీ చైర్మన్ దేవరాజు గౌడ్ కంప్లైంట్ ఇవ్వడం జరిగినది ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై రాజకీయ కక్షతో ఎటువంటి ఆధారాలు లేకుండా అసత్యాలు తప్పుడు వార్తలు సృష్టించి రాష్ట్రంలో శాంతి భద్రత విఘాతాలు కలిగిస్తు బిఆర్ఎస్ పార్టీకి రాజకీయ లబ్ధి చేకూర్చే విధంగా ప్రభుత్వాన్ని ఆర్థికంగా అస్థిరపరచడానికి సోషల్ మీడియాలో తప్పుడు కథనాలు సర్క్యూట్ చేస్తూ రాష్ట్ర ప్రజల మనోభావాలను మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల మనోభావాలను దెబ్బతీయడం జరిగింది అలాగే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరువుకు భంగం కలిగించే విధంగా తీవ్రమైన వ్యాఖ్యలు చేయడం జరిగినది కావున తప్పుడు ఆరోపణలు చేసిన బి ఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే హుజురాబాద్ శాసనసభ్యుడు పాడి కౌశిక్ రెడ్డి పై చట్టారీత్యా చర్యలు తీసుకోవాలని పోలీసు వారికి వివరించడం జరిగినది ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ కన్వీనర్ మరియు సీనియర్ న్యాయవాదులు పి శ్రీనివాస్ రెడ్డి, శ్రీకాంత్ గౌడ్ అంగరాజ్ శ్రావణ్ గౌడ్ మరియు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోనే శ్రీనివాస్ చందు ఏడియర్ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## సిబ్బంది నిక్కచ్చిగా విధులు నిర్వహించాలి



బాన్సువాడ టౌన్ ప్రజా జ్యోతి జూలై 25. ముఖ్యముగా ఆస్తి సంబంధిత నేరాలను అరికట్టాలనే ఉద్దేశంతో బాన్సువాడ పోలీస్ స్టేషన్‌లో సమీక్షా సమావేశం జిల్లా పోలీస్ అధికారి యం రాజేష్ చంద్ర %ఖూా% నిర్వహించారు ఈ సమీక్షలో బాన్సువాడ సబ్ డివిజన్ డీఎస్పీ బి విట్టల్ రెడ్డి బాన్సువాడ టౌను, రూరల్, బిచ్కుంద ఇన్స్పెక్టర్లు పాల్గొన్నారు. ఆస్తి నేరాలను నియంత్రణ చేయడంలో సవాళ్లను పరిశీలిస్తూ నేరాల నివారణ కోసం జిల్లా ఎస్పీ పలు సూచనలు, సలహాలు చేశారు అదేవిధంగా గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో బాన్సువాడ ట్యాంక్‌బండ్ మరియు పరిధిలో మంజీర డ్యాం గాంధారి %ఖూా% పరిధిలో పెద్ద గుజ్జల్ తండా సర్వాపూర్ వాగులను జిల్లా ఎస్పీ శ్రీ యం. రాజేష్ చంద్ర %ఖూా% పరిశీలించారు. వాగులు, వంతెనలు దాటి ప్రయాణించరాదని, సెల్ఫీలు తీసుకోవడం చేపల వేటకు వెళ్లడం వంటి ప్రమాదకర చర్యలకు దూరంగా ఉండాలని ఈ విషయం ప్రజలకు తెలియజేయాలని అధికారులకు సూచనలు చేశారు కార్యక్రమంలో బాన్సువాడ డిఎస్పీ బి. విట్టల్ రెడ్డి, బాన్సువాడ సబ్ డివిజన్ సిఐలు సిబ్బంది పాల్గొన్నారు.

## డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల కేటాయింపులో అక్రమాలపై ఎమ్మెల్యే ఆగ్రహం



ప్రజాజ్యోతి ఎఫెక్ట్

రాజంపేట జూలై 25 (ప్రజా జ్యోతి) డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల కేటాయింపులో పారదర్శకత తప్పనిసరి అని, అర్హులైన పేదలకే ఈ ఇండ్లు అందాలని కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణారెడ్డి స్పష్టం చేశారు. జూలై 21న ప్రజా జ్యోతి పత్రికలో ప్రచురితమైన రాజంపేట మండలంలోని అర్హుల జాబితాపై వచ్చిన వార్త పై ఆయన గంభీరంగా స్పందించారు. ఈ సందర్భంగా రాజంపేట తహసీల్దార్ జానకి ని ఆరా తీశారు. నాయకులైన, అధికారులైన, లంచాలు తీసుకొని జాబితాలో అవకతవకలు చేసినట్లు వస్తున్న ఆరోపణలపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. "ప్రజలకు న్యాయం జరగాలి. నియోజకవర్గంలో లంచం తీసుకుంటే కఠిన చర్యలు తప్పవు. నా నియోజకవర్గం అవినీతి రహితంగా ఉండాలనే నా సంకల్పం, అని ఆయన హెచ్చరించారు. ఈ విషయంపై ఆర్డీవో ను ఫోన్ ద్వారా సంప్రదించి పూర్తి వివరాలను తెలుసుకున్నారు. ఇళ్ల పంపిణీలో ఎటువంటి అక్రమాలు జరగకుండా, నిజమైన అర్హులకే ఇండ్లు కేటాయించేలా అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. ఒకవేళ ఏవైనా అక్రమాలు వెలుగులోకి వస్తే, బాధ్యులపై నిర్దాక్షిణ్యంగా చర్యలు తీసుకుంటాం, అని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పంపిణీ వ్యవస్థలో న్యాయం, పారదర్శకత పాటించేందుకు నియోజకవర్గమంతటా కఠిన పర్యవేక్షణ కొనసాగుతోందని తెలిపారు. అర్హత లేని వారికి ఇళ్లు కేటాయిస్తే సహించేది లేదని స్పష్టం చేశారు. ఇదే సమయంలో, ప్రజల్లో ఎవరికైనా అభ్యంతరాలుంటే లేదా ఫిర్యాదులు ఉంటే నేరుగా తన దృష్టికి తీసుకురావాలని ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరామరెడ్డి పిలుపునిచ్చారు.

## పోచారం ప్రాజెక్టలోకి వరద



నాగిరెడ్డిపేట్,జులై25(ప్రజాజ్యోతి): గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాలకు పోచారం ప్రాజెక్ట్ లోకి వరద నీరు చేరుతున్నట్లు డీఈ వెంకటేశ్వర్లు తెలిపారు.ప్రాజెక్ట్ ఎగువ ప్రాంతంలో కురుస్తున్న వర్షాలకు లింగంపేట్,గుండారం వాగుల ద్వారా వరద నీరు ప్రాజెక్ట్ లోకి వస్తుందని దింతో ప్రాజెక్ట్ పూర్తి స్థాయి నీటిమట్టం 21 అడుగులకు గాను శుక్రవారం సాయంత్రం వరకు 10.4 అడుగులకు ప్రాజెక్ట్ నీటిమట్టం చేరిందని,ఎగువ కురుస్తున్న వర్షాలకు 958 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతుందని దింతో 1.820 టీఎంసీ లకు గాను 0.523 టీఎంసీల నీరు ప్రాజెక్ట్ లో నిల్వ ఉందని డీఈ తెలిపారు..



## పేకాట స్థావరం పై దాడి .. ఐదుగురిపై కేసు

### 4390 నగదు ,4 ఫోన్లు, బైక్ స్వాధీనం

ప్రజా జ్యోతి జుక్కల్ ప్రతినిది జులై 25 పెద్ద కొడపగల్ మండలములోని విట్టల్ వాడి తండాలో పేకాట ఆడుతున్న 5 మంది పేకాట రాయుళ్లను పట్టుకుకొని కేస్ నమోదు చేశాము అని ఎస్సై అరుణ్ కుమార్ తెలిపారు. పేకాట ఆడుతున్నరని సమాచారంతో దాడి చేసే వారి నుండి రూ.4390 రూపాయలు నగదు, 4 మొబైల్ ఫోన్లు, బైక్ స్వాధీనం చేసుకొని వారిపై తెలంగాణ గేమింగ్ యాక్ట్ కింద కేసు నమోదు చేసినట్లు ఎస్సై అరుణ్ కుమార్ తెలిపారు.

## ఆత్మ గౌరవ గర్జనకు సభకు బీఆర్ఎస్ శ్రేణులు



ఎల్లారెడ్డి జూలై 25 (ప్రజా జ్యోతి ) లింగంపేట్ మండల కేంద్రంలో నిర్వహించే ఆత్మగౌరవ గర్జన కార్యక్రమానికి ఎల్లారెడ్డి మండలం నుండి బారాస నేతలు భారీగా తరలి వెళ్లారు. శుక్రవారం ఉదయం స్థానిక మాజీ శాసనసభ్యులు జజాల సురేందర్ ఫామ్ హౌస్ నుండి వందలాది మంది బారాస సమావేశం ఏర్పాటు చేసుకొని పలు వాహనాలకు అంబేద్కర్ చౌరస్తా నుండి గాంధీ చౌక్ మీదుగా భారీగా ర్యాలీగా తరలివచ్చి లింగంపేటలోని అంబేద్కర్ చౌరస్తాలో ఏర్పాటుచేసిన ఆత్మగౌరవ సభకు ముఖ్య అతిథిగా హాజరుకానున్న రాష్ట్ర బారాస వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమావేశానికి జరిగినట్లు పట్టణ ఆదిమూలం సతీష్ అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు జలంధర్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు ఆదిమూలంసతీష్ కుమార్, సొసైటీ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి,నర్సింలు పటేల్ సాయిలుతోపాటు మండలంలోని ఆయా గ్రామాల కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తేనీటి విందుకు కేటీఆర్ హాజరు



ఎల్లారెడ్డి జూలై-25(ప్రజా జ్యోతి) ఎల్లారెడ్డి పట్టణంలో ఓపండ్ల వ్యాపారి ఇంట్లో శుక్రవారం మాజీ మంత్రి కేటీఆర్ తేనీటి విందుకు హాజరయ్యారు. బాన్సువాడ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ ముజీబ్ వియ్యంకుడైన పండ్ల వ్యాపారి ఇంట్లో తేనీటి విందు హాజరైన కేటీఆర్ కు ముజీబ్ కుటుంబ సభ్యులు పుష్పగుచ్ఛం అందజేసి సత్కరించారు. అనంతరం కాసేపు ముచ్చటించి స్నాక్స్, టీ సేవించారు. ఆతర్వాత స్థానిక మాజీ మున్సిపల్ కౌన్సిలర్ జీనత్ ఇంటికి వెళ్లారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

## ఆయుర్వేదిక్ వైద్యురాలిగా దీప బాధ్యతల స్వీకరణ



నాగిరెడ్డిపేట్,జులై25(ప్రజాజ్యోతి): నాగిరెడ్డిపేట్ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర ఆయుర్వేదిక్ వైద్యురాలిగా జె.దీప శు క్రవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో భాద్యతలు స్వీకరించారు.గత సంవత్సరం నుంచి ఈ పోస్టు ఖాళీ ఉండడంతో ఇటీవలే ప్రభుత్వ నియామకాల్లో భాగంగా దీప కు కేటాయించడంతో ఆమె భాద్యతలు చేపట్టారు.ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ ఆయుర్వేదిక్ సేవలతో దీర్ఘకాలిక సమస్యలు నయమవుతయాని మండల ప్రజలు ఆయుష్ సేవలను వినియోగించుకోవాలని ఆమె సూచించారు.

## నూతన రేషన్ కార్డుల పంపిణీ



ప్రజా జ్యోతి జుక్కల్ ప్రతినిది జులై 25 పెద్ద కొడపగల్ మండలంలోని తాలబ్ తండాలో నూతన రేషన్ కార్డులను మాజీ సర్పంచ్ గణపతిరావు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... గత 10 సంవత్సరాలుగా బిఆర్ ఎస్ ప్రభుత్వం ఒక్క రేషన్ కార్డు కూడా పేదలకు అందించలేదని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో నూతన రేషన్ కార్డులతో పాటు, పాత రేషన్ కార్డులో అదనంగా కుటుంబ సభ్యుల పేర్లను చేర్చడం జరిగిందని తెలిపారు.పార్టీల కతీతంగా పేదలందరికీ సంక్షేమ పథకాలు అందించడం జరుగుతుందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో పంచాయితి కార్యదర్శి రమేష్,రేషన్ డీలర్ మోతిలాల్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కొలతల ప్రకారం ఇందిరమ్మ ఇండ్లు నిర్మించాలి

### మండల ప్రత్యేక అధికారి కిషన్



ప్రజా జ్యోతి జుక్కల్ ప్రతినిది జులై 25 రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లను లబ్ధిదారులు ప్రభుత్వ మార్గదర్శకాలు, కొలతల ప్రకారంగా నిబంధనల మేరకు నిర్మించుకోవాలి అని పెద్ద కొడపగల్ మండల ప్రత్యేక అధికారి కిషన్ అన్నారు.పెద్ద కొడపగల్ మండలములోని బుర్గుపల్లిలో మంజూరైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు భూమి పూజ చేసి మార్కింగ్ వేశారు.ఈ సందర్భంగా మండల ప్రత్యేక అధికారి కిషన్ మాట్లాడుతూ.... లబ్దిదారులు ఇందిరమ్మ ఇండ్లు నిర్మించేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకొని, ప్రభుత్వం తెలిపిన కొలతల ప్రకారం ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకోవాలని లబ్ధిదారులకు సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు బిల్లుల విషయంలో ఎలాంటి ఇబ్బందులు ఉండవని సంబంధిత అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించి బిల్లులు చెల్లించేలా కృషి చేస్తారని తెలిపారు. ఇళ్ల నిర్మాణాలలో జాప్యం చేయకుండా త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ లక్ష్మీకాంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అద్యక్షులు మహేందర్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరక్టర్ శ్రీహరి, కాంగ్రెస్ పార్టీ గ్రామ అద్యక్షులు రామారావు పటేల్,మారుతి తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు సరిపడా యూరియా అందజేస్తాం



ఎల్లారెడ్డి జూలై- 25(ప్రజా జ్యోతి) రైతులకు సరిపడా యూరియాను అందజేస్తామని మార్కెటింగ్ మానిటరింగ్ అధికారి శ్రీనివాస్ తెలిపారు. ఎల్లారెడ్డి లోని గండిమాసానిపేట్ పీఏసీఎస్ ఎరువుల నిల్వలను శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. గోదాంలోని ఎరువుల నిల్వలను, పంపిణీ వివరాలను తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఎరువుల కోసం వచ్చిన రైతులతో మాట్లాడారు. మోతాదుకు మించి యూ రియాను వాడొద్దని సూచించారు. ఎవరైనా యూరియాతో పాటు ఎరువులను అక్రమంగా నిల్వ చేసి కొరత సృష్టిస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. రైతులకు అవసరమైన ఎరువులు నిల్వలు సంమృద్ధిగా ఉన్నాయని రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ఎరువుల పంపిణీ పీవోఎస్ మిషన్ల ద్వారా జరుగుతుందా, లేదా అని రైతులను అడిగి తెలుసుకున్నారు.స్థానిక సహకార సంఘం ఎరువుల దుకాణాలను స్టాక్ బోర్డు వివరాలను నమోదు చేయాలన్నారు. కార్యక్రమంలో సొసైటీ అధికారులు తదితరులు ఉన్నారు.



## రేషన్ కార్డుల పంపిణీ ఘనత కాంగ్రెస్‌దే

ఎల్లారెడ్డి జూలై 25 (ప్రజా జ్యోతి ) పేద ప్రజలకు రేషన్ కార్డుల పంపిణీ ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కిందని ఎల్లారెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కురుమసేవ అన్నారు. శుక్రవారం ఎల్లారెడ్డి మండలంలోని వెలుట్ల, వెలుట్లపేట, అజామాబాద్, సోమార్ పేట్, రుద్రారం, మల్కాపూర్ తదితర గ్రామాలలో నూతనంగా మంజూరైన రేషన్ కార్డులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత అధికారంలో ఉన్న పదేళ్లలో ఒక్క రేషన్ కార్డు కూడా బీఆర్ఎస్ ప్రభుత్వం అందించలేదని ఆరోపించారు. రాష్ట్రంలో చాలా కాలం తర్వాత కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రేషన్ కార్డులు పంపిణీ చేస్తోందని తెలిపారు. గత ప్రభుత్వంలో ప్రజలు రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకొని ఆఫీసుల చుట్టూ తిరిగి అలిసిపోయారే తప్ప ఒక్క రేషన్ కార్డు కూడా మంజూరు చేయలేదన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఎక్కడ ఎన్నికలు ఉంటే అక్కడ సంక్షేమ పథకాలు అమలు చేసిందని విమర్శించారు. ఎన్నికలతో సంబంధం లేకుండా కాంగ్రెస్ ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తుందన్నారు. దేశంలో సన్నబియ్యం ఇచ్చిన ఏకైక రాష్ట్రం తెలంగాణ అని సీఎం రేవంత్ రెడ్డిని కొనియాడారు. గత యూపీఏ ప్రభుత్వంలో ప్రవేశపెట్టిన ఆహార భద్రత, అంత్యోదయ, అన్నపూర్ణ కార్డులను, ప్రస్తుతం కేంద్రంలోని మోదీ ప్రభుత్వం తొలగిస్తూ వస్తోందని ఆరోపించారు.

## డెంగ్యూ కేసు నమోదు



బిక్కనూరు జూలై 25( ప్రజా జ్యోతి) భిక్కనూరు మండలం పెద్ద మల్లారెడ్డి గ్రామంలో డెంగ్యూ కేసు నమోదు అయిందని, గ్రామస్తులు గురువారం తెలిపారు.గ్రామానికి చెందిన గోల్కొండ తిరుపతికి డెంగ్యూ వ్యాధి వచ్చిందని, మెరుగైన చికిత్స కోసం సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## ఆత్మగౌరవ సభకు బిఆర్ఎస్ నేతలు

రామారెడ్డి జూలై 25 (ప్రజా జ్యోతి) ఆత్మగౌరవ గర్జన సభ కార్యక్రమానికి రామారెడ్డి మండల కేంద్రంలోని పలు గ్రామాల కార్యకర్తలు భారీ ఎత్తున బయలుదేరడం జరిగింది. కార్యక్రమంలో కల్వకుంట్ల తారక రామరావు ని కలిసిన బిఆర్ఎస్ నాయకులు లింగంపేట్ కి విచ్చేసిన ఆత్మగౌరవ గర్జన సభ లో కేటీఆర్ మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్, వేముల ప్రశాంత్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్, బాజిరెడ్డి గోవర్ధన్,లను మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ మోసం పూర్వకంగా హామీలు ప్రజలకు ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం మాయ మాటలతో తెలంగాణ ప్రజలను మోసం చేసిందని అన్నారు. ప్రజలు కాంగ్రెస్ పార్టీని నమ్మే ప్రసక్తే లేదని అన్నారు.ఇచ్చిన మోసపూరిత హామీలు నెరవేర్చలేరని,ప్రభుత్వానికి ప్రజలే బుద్ధి చెప్తారని అన్నారు. గ్యారంటీలు,420, హామీలు ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఏ ఒక్కటి కూడా పూర్తిగా నెరవేర్చలేదని అన్నారు.కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రం నుండి రామారెడ్డి మండల నాయకులు పడిగల శ్రీనివాస్, కాసర్ల రాజేందర్, బాల్ దేవ్ చిన్న అంజయ్య, బండి శ్రీనివాస్, జంగం లింగం, హనుమాల రాజయ్య,ల్యాగల మహిపాల్, సుధాకర్, నర్సారెడ్డి, కడెం శ్రీకాంత్, పాల మల్లేష్, నారాయణరెడ్డి, ఇస్సాయిపేట్ రాజు, గొల్లపల్లి గ్రామ ప్రెసిడెంట్ రెడ్డి మల్లేష్, పోతునురి ప్రసాద్, ఆయా గ్రామాల కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## కురుస్తున్న వర్షాలతో ప్రజలు జర అప్రమత్తం



**కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కురుమ సాయిబాబా**

ఎల్లారెడ్డి జూలై 25 (ప్రజా జ్యోతి) ఎల్లారెడ్డి మండల ప్రజలకు విజ్ఞప్తి రాష్ట్రవ్యాప్తంగా భారీగా కురుస్తున్న వర్షాలతో మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కురుమ సాయిబాబా శుక్రవారం మీడియాతో తెలిపారు. గ్రామాలలో జాగ్రత్తలు పాటించాలని ఈదురు గాలులు వలన చెట్లు విద్యుత్ స్తంభాలు విద్యుత్ తీగలు, విద్యుత్ స్తంభాల దగ్గర ఎవరు నిలబడకూడదని శిథిలావస్థలో ఉన్న ఇండ్లలో నివసిస్తున్న ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. రైతులు వ్యవసాయ పొలాలకు వెళ్లే రైతులు వర్షాల వల్ల తగు జాగ్రత్తలు పాటించాలని కోరారు. తమ తమ గ్రామంలో ఎవరికైనా ఇబ్బందులు కలుగుతే తమ దృష్టికి తీసుకురావాలని , ప్రజా ప్రతినిధులు నాయకులు ప్రజలకు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంటూ సమస్యలను పరిష్కరించాలని కోరారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పని చేయండి

**ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి పిలుపు**



ఆర్మూర్ జులై 25(ప్రజాజ్యోతి) ఆలూర్ మండల కేంద్రంలో స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఆర్మూర్ శాసన సభ్యులు పైడి రాకేష్ రెడ్డి, మాట్లాడుతూ,ప్రతీ కార్యకర్త తన వ్యక్తిగత అభిప్రాయాలను పక్కనపెట్టి, పార్టీ అభ్యర్థి ఎవరు అయినా కలిసికట్టుగా పని చేస్తేనే విజయం సాధ్యమవుతుంది అని పార్టీ గెలుపే మా అందరి లక్ష్యంగా ఉండాలి అని మండల స్థాయి నుండి బూత్ స్థాయివరకు అందరూ నిష్టతో పనిచేయాలి" అని సూచించారు.పార్టీని బలోపేతం చేసే దిశగా ప్రతి ఒక్కరూ ఒకే లక్ష్యంతో ముందుకు సాగాలని నేతలు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు సుర శ్రీకాంత్, మరంపల్లి గంగాధర్, నూతల శ్రీనివాస్ రెడ్డి, కొత్తూరు గంగాధర్, గిరీష్,డాక్టర్ అరుణ్, హర్ష హరీష్,రామ్ రెడ్డి,మోతే శ్రావన్య, డిష్ పోశెట్టి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ దేవతలకు అభిషేకం



బోధన్ జూలై 25 (ప్రజాజ్యోతి). ఎడపల్లి మండలం ఠాణాకలాన్ గ్రామంలో శుక్రవారం గోదావరి నది నీళ్లు తీసుకువచ్చి గ్రామ శివారులో ఉన్న గ్రామ దేవతలకు మిత్లేష్ మహారాజ్ ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో జలాభిషేకం నిర్వహించారు. వర్షాలు సమృద్ధిగా కురవాలని, పాడిపంటలు పశు సంపద భోగభాగ్యాలతో పాటు పిల్లాపాపలు పెద్దలు ఆరోగ్యంగా ఉండాలంటూ గ్రామదేవతలకు మొక్కులు తీర్చుకున్నారు. గత నెల రోజుల నుండి వర్షాలు పడకపోవడం వలన రైతులు నాటిన పంట పొలాల్లో నీరు లేకపోవడంతో అనేక ఇబ్బందులు పడుతున్నారని గ్రామ పెద్దలు తెలిపారు. ఇప్పటికైనా దేవుడు కనుకరించి వర్షాలు సమృద్ధిగా కురిసే విధంగా చూడాలని వారు కోరుతూ ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ పాల్ద భాస్కర్ రెడ్డి, గ్రామ పెద్దలు ఆకుల సురేష్, పాల్ద రాజారెడ్డి, సంతోష్ రెడ్డి, రమేష్, బొగ్గుల పోశెట్టి, చాకలి సంతోష్, పర్మాల సాయిలు,గెంటే శ్రీనివాస్, పరుశురాం,గుండా శ్రీనివాస్, తెనుగు గంగాధర్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామసచివాలయం తనిఖీ

కమ్మర్ పల్లి జులై 25,ప్రజా జ్యోతి.కమ్మర్ పల్లి మండలం నాగపూర్ గ్రామ సంచివాలయం ను శుక్రవారం ఎంపీవో సదా శివ్ తనిఖీ చేయడం జరిగిందని తెలిపారు. బస్టాండ్ ఏరియా , రోడ్లు, మురికి కాలువలు , వాటర్ ట్యాంకులు క్లీన్ చేయించడం జరిగింది. నిన్నటి వర్షానికి బస్టాండ్ ఏరియా లో నీరు నిలిసినందున అట్టి నీటిని క్లియర్ చేయించడం జరిగింది. రోడ్లు, మురికి కాలువలు వెంబడి బ్లీచింగ్ పౌడర్ చల్లించడం జరిగిందని తెలిపారు. దోమల నివారణకు అని చర్యలు చేపట్టినట్లు అన్నారు. ఈ గ్రామ కార్యదర్శి సంధ్య పారశుధ్య సిబ్బంది పాల్గొన్నారు.





# రేవంత్‌లో రాము, రెమో

## ఆయనలో ఇద్దరు అపరిచితులున్నారని కేటీఆర్ ఎద్దేవా

**కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోనే పెద్ద బోగస్**

**దళితులకు వ్యతిరేకంగా పనిచేస్తున్న కాంగ్రెస్ పార్టీ**

**స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి బుద్ధిచెప్పాలి**

**దళిత బిడ్డకు అండగా బిఆర్ఎస్ పార్టీ**



నాగిరెడ్డిపేట్(లింగంపేట్), జులై25(ప్రజాజ్యోతి): కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోనే పెద్ద బోగస్ అని,హామీలు నెరవేర్చడంలో రేవంత్ రెడ్డి విఫలమయ్యాడని రాష్ట్రంలో దళితులకు వ్యతిరేకంగా పనిచేస్తున్న కాంగ్రెస్? ప్రభుత్వాన్ని త్వరలోనే గద్దెదించుతామని బీఆర్?ఎస్? వర్కింగ్? ప్రెసిడెంట్? కేటీఆర్ అన్నారు.శుక్రవారం లింగంపేటలో నిర్వహించిన దళితుల ఆత్మగౌరవ గర్జన సభలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్బంగా కేటీఆర్ మాట్లాడుతూ దళితుల పట్ల రేవంత్? ప్రభుత్వం అమానవీయంగా ప్రవర్తిస్తోందని మండిపడ్డారు.దళితుల జీవితాలలో ఒక అద్భుతమైన మార్పు తీసుకొచ్చిన ఘనత కెసిఆర్ ది అని అన్నారు.ఎన్నికలలో ఇచ్చిన ఆరు గ్యారంటీలలో ఒక్క గ్యారంటీ కూడా అమలు కాలేదని,ప్రజా పాలనలో అన్ని వర్గాల ప్రజలు మోసపోయారు. రేవంత్ రెడ్డిలో ఇద్దరు ఇద్దరు అపరిచితులు ఉన్నారని ఒకరు రాము,ఇంకొకరు రెమో అని ఎద్దెవ చేసారు.

**సాయిలుకు జరిగిన అవమానం క్షమించరానిది..**

లింగంపేటలోని అంబేద్కర్? విగ్రహం వద్ద ఇటీవల మాజీ ఎమ్మెల్యే జాజాల ఫొటోతో ఫ్లెక్సీ పెట్టిన మాజీ ఎంపీపీ సాయిలుకు పోలీసులు చేసిన అవమానం క్షమించరానిదన్నారు. ప్రభుత్వం అండచూసుకునే వారు అలా ప్రవర్తించారన్నారు. ఆయనకు జరిగిన అవమానాన్ని తెలంగాణకు జరిగిన అవమానంగా భావిస్తున్నామని పేర్కొన్నారు. కేసీఆర్? ఆదేశాల మేరకు లింగంపేటకు వచ్చానని.. ఆనాడు జరిగిన ఘటనకు బద్లా తీసుకుంటామని వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ సాయిలును సభలో సన్మానించారు.

**ముదాం సాయిలు ఇంట్లో భోజనం చేసిన కేటీఆర్**

సభ అనంతరం ముదాం సాయిలు ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారి ఇంట్లో సహపంక్తి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, దేశపతి శ్రీనివాస్, బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యేలు జాజాల సురేందర్,గంప గోవర్ధన్,హనుమంతు షిండే,బాజీరెడ్డి గోవర్ధన్,మాజీ జెడ్పి చైర్మన్ రాజు,నియోజకవర్గ బిఆర్ఎస్ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.



## నూతన రేషన్ కార్డులు పంపిణీ

నాగిరెడ్డిపేట్,జూలై 25 (ప్రజాజ్యోతి):

నాగిరెడ్డిపేట మండలంలోని ఆయా గ్రామాల్లో మంజురైనా లబ్ధిదారులకు శుక్రవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ పంచాయతీ కార్యదర్శులతో కలిసి రేషన్ కార్డులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు అందిస్తున్నామని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 18 నెలల కాలంలోనే సీఎం రేవంత్ రెడ్డి అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు అందజేయడం జరుగుతుందన్నారు.ఈ సందర్భంగా రేషన్ కార్డులు మంజురైనా లబ్ధిదారులు మంత్రి రేవంత్ రెడ్డి ఎమ్మెల్యేమదన్ మోహన్ రావు కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాలకు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పంచాయతీ కార్యదర్శులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

